నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 21, డిసెంబర్ 2024
పేజీలు: 04



# ఖాకీ కర్కశత్వం!

- ప్రభుత్వ ఉద్యోగిని చితకబాదిన వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి
- ఎస్పీ జోక్యంతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితుడికి చికిత్స
- ఒంటినిండా తీవ్ర గాయాలతో అల్లాడుతున్న బాధితుడు
- ఎస్సై తీరుపై సర్వత్రా విమర్శలు

మిగతా 3వ పేజీలో..

# ఎంబి చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

## ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ చేసిన చిక్కుడు అనురాధ



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-డిసెంబర్ 20:

క్రిస్టమస్ వేడుకల సందర్భంగా ఎంబి చర్చ్ వారి ఆహ్వాన మేరకు నల్లమల్ల అడవి ప్రాంతంలో అమ్రాబాద్ మండలం మల్లాపూర్ చెంచుపెంటల్లో నివసిస్తున్న ఆదివాసి చెంచు కుటుంబాలకు ఎంబి చర్చ్ వారి సహకారంతో చీరలు మరియు దుప్పట్లు పంపిణీ చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్మన్ చిక్కుడు అనురాధ. నల్లమల్ల ప్రాంతానికి సందర్శనకు వెళ్లిన సిబిఎం ట్రస్ట్ చైర్మన్ చిక్కుడు అనురాధకు మల్లాపూర్ పెంటకు చెందిన ఆదివాసి గిరిజనులు ప్రకృతిలో దొరికే పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలకడం మిగతా 2లో..



# పేదలకు ప్రభుత్వం అండ

- ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ
- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్

4వ పేజీలో..




# సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

4వ పేజీలో..



నేటి ఫోకస్ న్యూస్
శనివారం 21, డిసెంబర్ 2024

## ఎంబి చర్చ్ చర్చి ఆధ్వర్యంలో

# సెమీ క్రిస్మస్ వేడుకలు







(మొదటిపేజీ తరువాయి..)

జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజనుల పిల్లలతో ముచ్చటించిన చిక్కుడు అనురాధ వారికి చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ.. స్వచ్ఛమైన ప్రకృతి వాతావరణాన్ని తీసుకున్న ఆదివాసి గిరిజనులు కల్మషం లేని వారు అని వారికి కావలసిన అన్ని రకమైన వసతులను ఇందిరమ్మ రాజ్యంలో కల్పిస్తామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ పెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరావతి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.



## ప్రశ్నించే గొంతులపై రాజకీయ కక్షతో పెట్టే

# అక్రమ కేసులు నిలవవు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఏవి నిరూపణ కాలేదు..
- జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)ం -డిసెంబర్ 20:

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచలేక ప్రజాక్షేత్రంలో వస్తున్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టిని మళ్లించాలన్న ఉద్దేశంతో గత సంవత్సర కాలంగా కేటీఆర్ పై డ్రగ్స్ కేసు అని ఒకసారి జన్వాడ ఫామ్ హౌస్ కేసు అని ఇంకోసారి నిన్న లగచర్ల రైతుల ఉద్యమ కేసులో ఇరికించాలని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వార్థ పూరిత రాజకీయ లబ్ధి కోసమే తప్ప ఏ ఒక్క ఆరోపణ ను రుజువు చేయలేదని జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, తొర్రూరు జెడ్పిటిసి, భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు మంగళపెల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో విమర్శించారు.మంగళపెల్లి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను పెంచేందుకు పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అంతర్జాతీయంగా పెట్టుబడులు రాబట్టేందుకు ఈ ఫార్ములా రేస్ నిర్వహించి అందుకోసం 55 కోట్లు చెల్లించగా ఈ మొత్తం ముట్టినట్లు కూడా ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా వెల్లడించింది అని తెలిపారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫార్మా రేసులో ఏదో అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణ చేసి కేటీఆర్‌పై కేసు నమోదు చేయించడం ఆయన దివాలా కోరు రాజకీయానికి నిదర్శనమన్నారు.

ఈ ఫార్ములా రేస్ అంశం అసెంబ్లీలో చర్చిద్దామని బిఆర్ఎస్ శాసనసభాపక్షం స్పీకర్ని వాయిదా తీర్మానం కోరితే ప్రభుత్వం చర్చకు రాకుండా పారిపోయిందన్నారు. 14 సంవత్సరాల పాటు పోరాటం చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో నిర్బంధాలు



అణిచివేతలను ఎదుర్కొన్న కేటీఆర్ ను బిఆర్ఎస్ నాయకత్వాన్ని అక్రమ కేసులతోని భయపెట్టలేరని తెలిపారు. ప్రభుత్వ%శీ% పాలనా పరమైన వైఫల్యాలనుండి ప్రజల దృష్టిని మళ్లించే డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా ఇటువంటి కుట్రపూరితమైన కేసులకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. ఇటువంటి కక్షపూరిత రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మేలు చేయవన్నారు. కేటీఆర్‌పై వ్యక్తిగత కక్షతో ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తే విజ్ఞులైన తెలంగాణ సమాజం హర్షించదన్నారు. కేటీఆర్‌తో పాటు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నేతలపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేధావులు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు ఇటువంటి కక్షపూరిత చర్యలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రజల దృష్టి మళ్లించేందుకు పెట్టిన కేసులను ఉపసంహరించుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తెలంగాణ భవన్ వద్ద భారీగా

# పోలీసుల మోహరింపు

- కెటిఆర్‌పై కేసు నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 20:

తెలంగాణ భవన్ వద్ద పోలీసులు భారీ గా మోహరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ-కార్ రేసులో ఏసీబీ కేసు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. కాగా, కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారా వుపై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అను మతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆ ర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళ వారం సీఎస్ శాంతికుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో బుధవారం సాయం త్రం ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువా రం సాయంత్రం కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ న మోదు చేశామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. ఎన్నికల నియమావ ళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుం డా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇం డియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజి నీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమో దు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1) (ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించా రని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ సహా ఇతర అధికారులను విచారిం చేందుకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ బం జారాహిల్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో సమావేశ మ య్యారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా బృందాన్ని విచారణ కోసం ఏర్పాటు చేసి నట్టు తెలిసింది. ఈ టీమ్‌లో పది మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం. విచారణ వివరాలు ఎప్పటికప్పుడు ఏసీబీ ఉన్నతాధికారికి, వారి నుంచి ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కేటీఆర్‌కు త్వరలోనే విచారణ నోటీసులను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నారు. ఇప్పటికే కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్ర ప్రజలకు ఈ-కార్ రేస్ గురించి వాస్తవాలు వెల్లడించడంతో ఆయనను అక్రమంగానైనా అరెస్టు చేస్తారనే ప్రచారం జరు గుతున్నది. ఇప్పటికే పలు అక్రమ అరెస్టుల తో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో కేటీ ఆర్ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తు న్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముగిసిన వెంటనే నోటీసులు అందజేస్తారని సమాచారం.

# హామీలు మరిపించేందుకే తప్పుడు కేసులు

- కేటీఆర్‌పై చిల్లర కేసు.. విచారణలో అన్ని తేలుతాయ్
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 20:

ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఆరోపించారు. తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ఎన్నో ఎంక్వయిరీలు చేయించారని, అయినా కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు. కేటీఆర్‌పై ఒక చిల్లర కేసు పెట్టారని, తప్పు చేసినట్లయితే శాసనసభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ఫార్ములా వన్ రేసుపై సమాధానం చెప్పడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని జగదీష్ రెడ్డి చెప్పారు. చర్చ పెట్టకుండా ఎందుకు పారిపోతున్నారని, దమ్ము లేదా..? అని ఆయన ప్రశ్నించారు. రైతు రుణ మాఫీ, మహిళా సమస్యలపై అసెంబ్లీలో చర్చనే లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అప్పు నాలుగు లక్షల కోట్లేనని ఆర్బీఐ స్పష్టం చేసిందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా వన్‌పై చర్చ కచ్చితంగా జరగాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వాస్తవాలు ప్రజలకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో 1.2 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని, దీన్నిబట్టి వాళ్ళు ఐదేళ్లలో ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తారని అన్నారు. అసత్యాలతో బీఆర్ఎస్ పార్టీని బయపెట్టలేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, వెధవ వేషాలు వేసినా ప్రజాక్షేత్రంలో, శాసనసభలో నిలదీస్తామని జగదీష్ రెడ్డి అన్నారు. ఫార్ములా వన్‌పై తప్పక అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని, బడే భాయ్, చోటే భాయ్ ఒకే లైన్‌లో ఉన్నారని ఆరోపించారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి**

**హరిపిరాల హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**



తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 20

రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని మహబూబాబాద్ డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు..శుక్రవారం మహబూబాద్ జిల్లా హరిపిరాల ఉన్నత పాఠశాలలో మాజీ ఉపసర్పంచ్ చెంచర్ల రాజు పాఠశాల టీచర్స్ సహకారంతో పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 27 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాల సాధనకై పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం అన్నారు. స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు చదువు మీద శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.పదో తరగతి విద్యార్థులు బెస్ట్ ప్రాక్టీస్ కింద పాఠశాలకు గైర్హాజరు కాకుండా ఉపాధ్యాయులు చూడాలని, పదోతరగతి విద్యార్థులను విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోని వారి మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు . కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చయ్య, ఉపాధ్యాయులు ఎం రవి, కే సుధాకరా చారి, మధుకర్ రెడ్డి ,రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, సిహెచ్ శంకర్, రవీందర్, తస్లీమ సుల్తానా, మహేందర్, డి సంపత్,చంద్రప్రకాష్ ,ఆంజనేయులు, పిడి రాజు,ఏపీపీసి చైర్మన్ మల్లీశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి : డిఎంహెచ్వో మురళీధర్

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 20

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్యాధికారి గుండాల మురళీధర్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజుతో కలిసి డిఎంహెచ్వో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....క్రిస్మస్ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషం తీసుకురావాలని కోరారు. క్రీస్తు జీవితం త్యాగానికి ప్రతీక అని తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచేలా వైద్య సేవలు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చింత రమేష్, శంకర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు ప్రమీలరావు, సుధీర్ రెడ్డి, సారంగపాణి, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, వైద్యాధికారి జ్వలిత,వైద్యులు మీ రాజ్, ప్రియాంక, మానస, నందన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ, గడీల మైసమ్మ ఆలయంలో అన్నదానం

**ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదానాన్ని ప్రారంభించిన జంపన్న.**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 20:

న్యూ బోయిన్ పల్లి చిన్నతోకట్ట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ, గడీల మైసమ్మ ఆలయంలో భక్తులజు అమ్మవార్లకు సమర్పించిన వడి బియ్యంతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ హాజరై ఆలయంలో పూజలు చేసి, అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... అమ్మవారికి వడి బియ్యం భక్తులు సమర్పించి మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. వడిబియ్యంతో బస్తీవాసులకు అన్నదానం చేసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్. శ్రీనివాస్, మీనా భాస్కర్, ఆలయ ధర్మకర్త ఎల్లుబాయి, ఆలయ కమిటీ సభ్యులు కొండల్ యాదవ్, ముకేశ్ యాదవ్, జాజుల క్రాంతి, జై కుమార్, విజయ్, రాజు, సాయి, వేణు, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ గురువు చేతుల మీదుగా 4 పాటలు ఆవిష్కరణ

**అంబాత్రయ క్షేత్రం అమ్మవార్లపై అద్భుతమైన పాటలను రూపొందించిన మీసాల రామన్న ను శ్రీశ్రీశ్రీ పరా శ్రీ ఘన సన్మానం.**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 20:

శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రంలోని ముగ్గురమ్మల పుణ్యక్షేత్ర పాటలను, ఊట్కూరు మండలం, బిజ్వారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ గురువు గారి చేతుల మీదుగా 4 పాటలను ఆవిష్కరణ చేయడం జరుగుతుందని, అక్షయ రికార్డింగ్ స్టూడియో అధినేత, గాయకుడు మీసాల రామన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య పరా శ్రీ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భవిష్యత్తులో పాటలను రూపొందించాలని తెలియజేస్తూ, మీసాల రామన్నను, వారి బృందాన్ని ఘనంగా సన్మానం చేశారు. మీసాల రామన్న మాట్లాడుతూ... ఎంతో పవిత్రమైన ముగ్గురమ్మల పుణ్యక్షేత్రన్ని తెలియజేస్తూ అక్షయ రికార్డింగ్ స్టూడియో ఆధ్వర్యంలో, మీసాల రామన్న సారధ్యంలోని 4 పాటలను శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ గురువుగారి చేతుల మీదుగా పాటలను ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిని వ్యవస్థ నిర్మూలన రాష్ట్ర అధ్యక్షులు హాజమ్మ, సీనియర్ కళాకారులు అంజనేయులు, రచయిత ఉందేకోటి కృష్ణయ్య, తబల ప్రవీణ్, తెలంగాణ దండోరా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఈదునూరి నాగమణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల రుద్రమదేవి, మీసాల రామన్న కళాబృందం తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

**-అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని పెబ్బేరు మార్కెట్ యార్డు, కంచిరావు పల్లి ఐ.కే.పి, సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అకస్మాత్తుగా వచ్చే వర్షాల నుండి ధాన్యానికి రక్షణ కల్పించే విధంగా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## ప్రముఖులకు డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఆహ్వాన పత్రాలు



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి లోని రాణి లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జరిపే గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు అలుమిని కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖులకు శుక్రవారం ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రజిని, కలెక్టర్ ఆదర్శ్ సురభి, రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లు సంచిత్ గంగ్వార్, వెంకటేశ్వర్లు ఇతర జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు తదితర ప్రముఖులకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ జాయింట్ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, అధ్యాపకులు గులాం హుస్సేన్, జిల్లా కోర్టు ప్రభుత్వ ప్లీడర్ కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, రచయిత జనజ్వాల, సీనియర్ అధ్యాపకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కోర్టు ఏజీపీగా చంద్రశేఖర్

## వల్మిడి వాసికి అరుదైన గౌరవం

**పాలకుర్తి(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 20**

మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది చెరుకు చంద్రశేఖర్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది.జనగామ జిల్లా కోర్టు (ఏజీపీ)అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయ వ్యవహారాల కార్యదర్శి ఆర్.తిరుపతి పేరిట ఉత్తర్వులు జారీ అయ్యాయి. చంద్రశేఖర్ పదో తరగతి వరకు ముత్తారం ఉన్నత పాఠశాలలో, ఇంటర్ కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,డిగ్రీ తొర్రూరు సాయిరాం డిగ్రీ కళాశాలలో, హైదరాబాదులోని అంబేద్కర్ న్యాయ కళాశాలలో న్యాయవిద్యను పూర్తి చేశారు. కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) చేశారు. బార్ కౌన్సిల్ లో పేరు నమోదు చేసుకొని 2013 నుంచి జనగామ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. పదో తరగతి చదువుతున్న రోజుల్లోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆకర్షితుడై ఆ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. 2001 నుంచి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉద్యమ



కాలంలో అనేక పోరాటాల్లో క్రియాశీల పాత్ర పోషించారు. అప్పటి ప్రభుత్వం ఉద్యమకారులపై నిర్బంధఖాండ కొనసాగించినా ఏనాడూ భయపడకుండా ముందుకు సాగారు. 2001 నుంచి నేటి వరకు నిబద్ధతతో మచ్చలేని నాయకుడిగా ఎదిగారు. న్యాయ అంశాలపై మంచి పట్టున్న చంద్రశేఖర్ కక్షిదారుల కేసులు, సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. అలాగే నలుగురిని కలుపుకపోయే, పది మందికి మేలు చేసే గుణం కలిగిన ఆయన అవసరార్థులకు అండగా నిలబడుతున్నారు.ఈ సంద ర్భంగా చంద్రశేఖర్ మాట్లా డుతూ....తనకు అప్పగించిన విధులను ఎలాంటి పక్షపాతం, తారతమ్యం లేకుండా నిర్వర్తిస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి, న్యాయాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఏజీపీ పదవి రావడానికి సహకరించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.



## రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పెద్దవంగర మండలం చిట్యాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్

**మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు , డిసెంబర్.20**

జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ, ఈనెల 14, 15, 16వ తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలోని సాంకేతిక విద్య కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన చెకుముకి రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో మహబూబాబాద్ జిల్లా నుంచి పాల్గొనిన పెద్ద వంగర మండలం, చిట్యాల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్. లుకేష్, ఆర్ . రవి కీర్తన్, వి. వర్షిత్ ఒక టీం గా ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే.

ఈ విజయాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ , అద్వైత్ కుమార్ సింగ్ పిల్లలను తన చాంబర్లో అభినందించారు. వారిని అభినందిస్తూ, భవిష్యత్తులో ఈ విధంగా కష్టపడుతూ ఉన్నత స్థాయిలను అధిరోహించాలని పిల్లలకు సూచించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి, బి అప్పారావు, జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాహితీ శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ప్రతాపని మంగపతి రావు, చెకుముకి కన్వీనర్ ఆగుర్తి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. విజయ్ కుమార్, గైడ్ టీచర్, యు. యుగేందర్, ఎ. కొటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్.

**ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ డిసెంబర్ 20:**

పేద ప్రజలకు అనునిత్యం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ అన్నారు. శుక్రవారం నాడు నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన పెద్దింటి లక్ష్మికి 60,000/- రూపాయల చెక్ మరియు అల్లాపూర్ కి చెందిన నూలు జాన్వి 60000/- రూపాయల చెక్కులను బండి రమేష్ గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ



చేసుకోగ 1,20,000/- రూపాయలు మంజూరు అయినవి. అట్టి చెక్కులను శ్రీ బండి రమేష్ చేతుల మీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, పుష్ప రెడ్డి, కుక్కల రమేష్, కృష్ణ రాజ్పుత్, మొయిజుద్దీన్, రేష్మ, రమాదేవి, పాల్గొన్నారు.

# స్కోత్ గ్యాస్పెల్ చర్చ్ ప్రారంభోత్సవం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు తో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 20:**

కంటోన్మెంట్ నియోజకవర్గం రసూల్ పురం 2వ వర్డులోని స్కోత్ గ్యాస్పెల్ చర్చ్ ప్రారంభోత్సవన్ని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... ఏసుక్రీస్తు సేవ కరుణ త్యాగానికి ప్రతీక అన్నారు. మనుషులందరూ ఆయన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. అలాగే క్రిస్టియన్ సోదరులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్స్ సోదరులకు చర్చిలకు ప్రభుత్వం తరపున లక్ష రూపాయలు గిఫ్ట్.**

క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్స్ సోదరులకు చర్చిల ద్వారా ప్రభుత్వం తరపున



లక్ష రూపాయలను గిఫ్ట్ గా అందిస్తుందాని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఈ అంశానికి సంబంధించి కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ చర్చ్ లో పాస్టర్లతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు చర్చ్ ల పరిస్థితులు, వారికున్న సమస్యలపై ఎమ్మెల్యే పాస్టర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు, సంద్రపాటి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ చర్చిల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్షకులకు సమాన వేతనం చెల్లించాలి

**-ఒప్పంద ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలి**

**-మహిళలు బోనాలు, పురుషులు మెడలో దండలు వేసుకుని డబ్బు చప్పుళ్ళతో భారీ ర్యాలీ**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



గత 11 సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో ఒప్పంద ఉద్యోగులుగా చాలీచాలని వేతనాలతో చేస్తున్న తమకు సమాన వేతనంతో పాటు అన్ని రకాల అలవెన్సులు కల్పించాలని సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగినులు తలపై బోనాలు ఎత్తుకోగా, పురుష ఉద్యోగులు మెడలో దండలు వేసుకుని డప్పు చప్పులతో వనపర్తి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ ఆందోళన ఆపబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉద్యోగులు, ఆఫీసు సిబ్బంది, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, స్కూల్ కాంప్లెక్స్ సిబ్బంది, సిఆర్పి లు, పాఠశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆర్ట్ క్రాఫ్ట్, మెసెంజర్లు, కేజీబీవీ లో పనిచేసే నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి ఆహ్వానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని రాణి లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిపే స్వర్ణోత్సవ వేడుకలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి నిర్వాహకులు ఆహ్వానం పలికారు. శుక్రవారం ఆహ్వాన కమిటీ సభ్యులైన మాజీ జాయింట్ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, అధ్యాపకులు గులాం హుస్సేన్, జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ డి. కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, నందిమల్ల అశోక్, మాణిక్యం పాల్గొన్నారు.